**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 19 ఏప్రిల్, 2020.**

## వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన వలస కార్మికులు కరోనా లాక్‌డౌన్ వల్ల విజయవాడ నగరంలో అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. భోజనం కూడా సరిగా అందక అల్లాడిపోతున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ప్రభుత్వం ఆహారం సరిగ్గా అందచేయడం లేదు. అనేక ప్రాంతాల్లోని వలస కార్మికుల క్యాంపుల్లో ఉన్నవారికి ఏ ఇతరులకో చెప్పి భోజన ఏర్పాట్లు చేయమంటున్నారు. ఈ సహాయం చేస్తున్నవారుగానీ, యజమానులుగానీ, ఇతరులుగానీ అరకోర చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయం విషయంలో వలస కార్మికులకు చేసిన వాగ్దానం అమలుగావడంలేదు. ఇటువంటి స్థితిలో సిపిఐ(యం) చొరవను గుర్తించి దాతలు ఉదారంగా వస్తువులు పంపుతున్నారు. విజయవాడ గవర్నర్‌పేట లోని బెంగాలీ వలస కార్మికులకు ఇలాంటి దాతల నుండి వచ్చిన బియ్యం, పప్పు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు అందించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు కూడా ఉన్నారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వలస కూలీలకు, కార్మికులకు, ఉపాధి కోల్పోయిన పేదలకు సిపిఐ(యం) సేవా కార్యక్రమాల ద్వారా అన్నదానం, బియ్యం తదితర నిత్యావసర వస్తువుల పంపిణీ విస్తృతంగా చేస్తోంది. మాస్కులు, శానిటైజర్లు, గ్లౌజులు ఇతర రక్షణ సామాగ్రి కార్మికులకు, ప్రజలకు అందిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంకా ఎవరికైనా అందకపోతే ఇబ్బందుల్లో ఉన్న ప్రజలు సిపిఐ(యం) కార్యాలయాలకు ఫోన్ ద్వారా తెలియజేస్తే సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

ప్రభుత్వం వలస కార్మికులను వారి స్వస్థలాలకు పంపడానికి ఉచితంగా రవాణా ఏర్పాట్లు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఈలోగా ఆర్థిక సహాయం, రేషన్, నిత్యావసరాలు, వైద్య సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేస్తోంది.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి